# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, తెలంగాణ

15 జులై 2025




## పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయండి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్



**మహాదేవపూర్, జులై 14( నినాదం):** పెండింగులో ఉన్న స్కాలర్షిప్స్,ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు కు ఆయన పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. మహదేవపూర్ మండల కేంద్రంలోని ఇంటర్ మరియు డిగ్రీ విద్యార్థులకు ఎస్ఎంచ్ హాస్టల్లో ఏర్పాటు చేయాలని, మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైమరీ హై స్కూల్ విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, మండలంలో ఇంటర్ డిగ్రీ చదువుకుంటున్నటువంటి విద్యార్థులకు హాస్టల్ వసతి లేకపోవటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఆయన వినతిపత్రంలో కోరారు.

## వికలాంగుల హామీలను నెరవేర్చండి



**మహాదేవపూర్, జులై 14 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు వంశి గౌడ్ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు కు వినతి పత్రాన్ని అందజేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఓ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన మంత్రి శ్రీధర్ బాబు ను వికలాంగులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు 6000, వృద్ధాప్య వితంతు పెన్షన్లు 4000 అందజేస్తామని మాట ఇచ్చిందని తక్షణమే వాటిని అమలు చేసి తమను ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్, వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు సమ్మయ్య తో పాటు పలువురు వికలాంగులు పాల్గొన్నారు.

## రైతుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు



**మహాదేవపూర్, జులై 14 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో జరుగుతున్న చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ కెనాల్ పనులపై రైతుల విజ్ఞప్తికి ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన రైతు పోత వెంకటస్వామి గృహంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎర్ర చెరువు, మందరం చెరువు రిజర్వాయర్ల కింద కెనాల్ ల ద్వారా భూములు కోల్పోతున్న రైతులు వారి సమస్యలు వివరించగా మంత్రి సానుకూలంగా స్పందించారు. దీంతో మండలంలోని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తుల స్వీకరణ


**చింతపల్లి, జూలై 14 (నినాదం):** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గంటల ప్రతిపాదికన(హెచ్. బి. టి ) ఉపాధ్యాయులుగా పని చేయుటకు ఆసక్తిగల అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోవచ్చని పాఠశాల ప్రిన్సిపాల్ ఆముల్ జమల్ అస్రా ఒక ప్రకటనలో తెలిపారు. టి జి టి. తెలుగు -1 పోస్ట్ కు టెట్ అర్హత కలిగి ఉన్న అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 16న పాఠశాలలో ఉదయం 10.00గంటలకు డెమో ఇవ్వడానికి తమ తమ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆమె పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు వినియోగించుకోవాలని ఆమె కోరారు.

మల్లు రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, జులై 14 (నినాదం):** నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి జన్మదిన వేడుకల సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మల్లు రవి నివాసంలో జరిగిన జన్మదిన వేడుకల్లో పాల్గొని శాలువా కప్పి, పుష్పగుచ్ఛమందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ ప్రభాకర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్,మాజీ సర్పంచ్ కావలి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

### టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలు, దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్ అధికారులను కోరారు. సోమవారం హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని హెచ్.ఎం.డబ్లు.ఎస్.ఎస్.బి కార్యాలయం నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్ పాల్గొని, శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో తమ దృష్టికి ప్రజలు తీసుకువచ్చిన మంజీర పైప్ లైన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ పైప్ లైన్ పనులపై జీఎం, డిజిఎం ఇతర అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దిశనిర్ధేశంలో అధికారులు అభివృద్ధి, సమస్యల పరిష్కారమే ద్యేయంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, నవీన్, రాము, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంకెప్పుడు ఇస్తారు సారూ.. ఇంకుడుగుంతల బిల్లులు

### మూడేళ్లైనా బిల్లుల జాడేది....?

### అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోని వైనం....

### స్థానిక ఎంపీడీవో చొరవ చూపి బిల్లులు చెల్లించాలని గ్రామస్తులు వినతి...

**దమ్మపేట, జులై 14(నినాదం):** నీటి వృధాను అరికట్టి భూగర్భ జలాలు పెంచే దిశగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంకుడు గుంతల కార్యక్రమం చేపట్టినప్పటికీ బిల్లులు చెలించడంలో విఫలం అయింది. మండల పరిధిలోని చిన్నగొల్లగూడెం గ్రామంలో గత మూడు సంవత్సరాలైనా ఇంకుడు గుంతల బిల్లులు రాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు, ఫీల్డ్ అసిస్టెంట్ కు ఎన్నో సార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని, కేవలం ఇంటికి వచ్చి ఇంకుడు గుంత ఫోటోలు దాదాపు ఒక 5,6 సార్లు తీసుకున్నారే కానీ బిల్లులు మాత్రం చేయలేదని వాపోతున్నారు. ఎన్ని సార్లు అధికారులకు మోర పెట్టుకున్న ఎదో సాకు చెప్తూ కాలం వెళ్లబుచుతున్నారని తెలిపారు. అసలు బిల్లులు ఇప్పటి వరకు అందకపోవడంతో పంచాయతీ అధికారులు కాజేశారని పలు అనుమానాలు వ్యక్త పరుస్తున్నారు.

**గతంలో ఇంకుడు గుంతల నిర్మించాలని నీళ్ళు, కరెంటు ఆపారు...**



గత మూడు సంవత్సరాల క్రితం అప్పటి పంచాయతీ అధికారులు ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని వారి టార్గెట్ పూర్తి చేసుకోవడం కోసం మాపై వత్తిడి తెచ్చి ఇంకుడు గుంత నిర్మించకపోతే కరెంటు కట్ చేస్తాం, నీళ్లు ఆపుతాం అంటూ బెదిరించి రెండు మూడు రోజులు కరెంటు కట్ చేసి నీళ్లు ఆపారని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నపటికీ అధికారుల ఒత్తిడితో అప్పు చేసి మరి ఇంకుడు గుంతలు నిర్మించుకున్నామని తెలిపారు. అప్పటి నుండి ఇప్పటి వరకు బిల్లులు కోసం ప్రాధేయపడుతున్న ఇబ్బందులకు గురి చేస్తున్నారని గోడును వెళ్లబుచ్చారు.



**గత పంచాయతీ సెక్రటరీ మీద పలు అనుమానాలు...**

ఇంకుడు గుంతల విషయం లో గత పంచాయతీ సెక్రటరీ కజేశారాని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే బిల్లులు మూడు సంవత్సరాలు నుండి రాకపోవడం ఏమిటి అంటూ తాజా సెక్రటరీ అనడం గమనార్హం. అలా అయితే ఇంకుడు గుంతల బిల్లులను పాత సెక్రటరీ కా చేసారా..? అనే అనుమానాలు ప్రజలకు కలుగుతున్నాయి. ఇప్పటికైనా స్థానిక ఎంపీడీవో విచారణ చేపట్టి బిల్లులు అందించాల్సిందిగా ప్రజల కోరుతున్నారు.

## భూభారతి చట్టాన్ని వెంటనే అమలు చేయాలి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు

**హుజూర్‌నగర్, జూలై 14 ( నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలు కొరకు తీసుకొచ్చిన భూభారతి చట్టాన్ని వెంటనే అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. భూభారతి చట్టాన్ని వెంటనే అమలు చేయాలని కోరుతూ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం నాడు గరిడేపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం డిప్యూటీ తాసిల్దారు కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి కారణంగా రైతులు చాలా నష్టపోయారని పట్టదారులు,పట్టదారులు కాకుండా పోయారని భూమి పైన ఉన్న కూడా పట్టా లేకుండా ఉండాల్సిన పరిస్థితి ఉన్నదని, భూభారతి చట్టం ద్వారా మొత్తం భూములను సర్వే చేసి ఎవరైతే భూమి మీద ఉండి పట్టా లేకుండా



వున్నారో వారికి పట్టాలను ఇచ్చి, నకిలీ పట్టాదారులను రికార్డుల నుంచి తొలగించి అసలైన పట్టదారులకు న్యాయం చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య,ఎ ఐ టి యు సి జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి, పోకల ఆంజనేయులు, ప్రధాని సైదులు,కుందూరు వెంకటరెడ్డి, గోధుమల ఈశ్వరచారి, దర్శన్ ఆచారి పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కూల్ హెడ్ మాస్టర్ గోవింద్ ట్రాన్స్ఫర్

- పిడిఎస్‌యు విద్యార్థి సంఘం పోరాట ఫలితం
- క్రిమినల్ మైండ్‌తో ఉన్న హెడ్మాస్టర్ గోవింద్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్‌కి అన్ఫిట్
- అతన్ని ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నుంచి సస్పెండ్ చేయాలి
- పిడిఎస్‌యు విద్యార్థి సంఘం డిమాండ్

**చేవెళ్ల జులై 14(నినాదం):** చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ముందు ధర్నా నిర్వహించిన పిడిఎస్ యు, ఏబీవీపి, కాంగ్రెస్ పార్టీ , టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మరియు గ్రామస్తులు జిల్లా విద్యాశాఖ అధికారి పాఠశాలకి వచ్చి రాజకీయ నాయకులు గ్రామస్తులు విద్యార్థి సంఘాల నాయకులతో మాట్లాడి ఆరవ తరగతి విద్యార్థిని బూటుకాలితో తన్ని, కొట్టిన కారణంతో షాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల హెడ్మాస్టర్ గోవింద్ నీ జిల్లా విద్యాశాఖ అధికారి ట్రాన్స్ఫర్ చేశారు. ఈ సందర్భంగా పిడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి వై.గీత, పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ హెడ్మాస్టర్ గోవింద్ పాఠశాలకు వచ్చినటువంటి పిఎం శ్రీ కింద వచ్చిన నిధులను ఏం చేశారో సమాధానం చెప్పాలి అని అన్నారు. పాఠశాల స్కావెంజర్కు వచ్చిన జీతం మూడు నెలలకు 12000 వస్తే 2700 ఇచ్చి మిగతావి తీసుకున్నాడు. పాఠశాలలో మహిళా ఉపాధ్యాయునీలు మూత్రశాల మరుగుదొడ్లు వాడుకోవాలంటే ప్రధానోపాధ్యాయునికి ప్రతి నెల 150 రూపాయలు చెల్లించాల్సిందే. పాఠశాలలో ఉన్న ఫర్నిచర్ పాత పుస్తకాలు అన్నిటిని దొంగ దారిన అమ్ముకోవడం



జరిగింది. గతంలో ఇతని పైన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినట్టు ఉంది. ఆడవాళ్ళని కూడా చిన్న చూపు చూస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇలా క్రిమినల్ మైండ్ తో ఉన్న హెడ్మాస్టర్ గోవింద్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కి అన్ఫిట్ అని ఇలాంటి వ్యక్తిని వెంటనే విధుల నుంచి తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పాఠశాలకు వస్తున్నటువంటి " పిఎం శ్రీ" ఫండ్స్ ఎక్కడికి పోయాయి, ఎన్.సి.సి విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన డబ్బుల లోంచి ఒక్కో విద్యార్థి నుండి 1000 రూపాయలు తీసుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. డీఈవో ట్రాన్స్ఫర్ తో సరి పెడితే కుదరదని శాశ్వతంగా విధుల నుండి తొలగించాలని ఈ విషయం పై జిల్లా విద్యాశాఖ అధికారి హెడ్ మాస్టర్ గోవింద్ పైన విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేస్తూ ఇట్టి విషయం పైన విద్య కమిషన్ చైర్ పర్సన్ సీత దయాకర్ రెడ్డి గారికి కూడా పోస్ట్ ద్వారా కంప్లైంట్ పంపించడం జరిగింది. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కమిటీ గా డిమాండ్ చేస్తున్నాం.. ఈ కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు న్యాలట అశోక్, చేవెళ్ల డివిజన్ ప్రధాన కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్, నాయకులు మ్యాతరి అశోక్ పాల్గొన్నారు.

## ఘనంగా వీర గంగమ్మ తల్లి బోనాల జాతర

**హుజూర్ నగర్, జూలై 14 ( నినాదం):** గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న పరెడ్డిగూడెం గ్రామంలో సోమవారం నాడు శ్రీ వీర గంగాదేవి గణపతి సుబ్రహ్మణ్యేశ్వర సహిత నాగేశ్వరి అమ్మవారి ఆషాడ మాసపు బోనాల పండుగ సోమవారం నాడు అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలు అందరి సహకారంతో నిర్వహించడం జరుగుతుంది అని ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీ వీర గంగాదేవి అమ్మవారి బోనాల జాతర భక్తుల నడుమ గ్రామస్తుల నడుము యాదవుల విన్యాసాల మధ్య గ్రామంలోని ఆడపడుచులు మహిళలు బోనాలు ఎత్తుకొని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు, గ్రామంలో కొలువు దీరిన వీర గంగా దేవి అమ్మవారు భక్తుల పాలిట కల్పవల్లివై కోరిన కోరికలు తీరుస్తూ పాడి పంటలు పశు సంపద చల్లగా ఉండాలని గ్రామంలో ఉన్న నిరుద్యోగులందరికీ మంచి ఉద్యోగాలు రావాలని గ్రామస్తులు అందరూ ఆయురారోగ్యాలతో సుఖా సంతోషాలతో ఉండాలని శ్రీ వీర గంగా నాగేశ్వరి అమ్మవారి ఆశీర్వాదం గ్రామస్తులపై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీ వీర గంగాదేవి అమ్మవారి ఆలయం దగ్గర ప్రతి సోమవారం శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కొలుపు చెప్పడం జరుగుతుందని



ఆలయ నిర్వాహకులు శ్రీ వీర గంగాదేవి అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ మాజీ సర్పంచ్ వీరం రెడ్డి లక్ష్మి శంబిరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మల్లురవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, జులై 14 (నినాదం):** నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లురవి జన్మదిన సందర్భంగా సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో గల ఎంపీ నివాసం వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఉన్నత విద్యావంతుడు, పిలిస్తే పలికే నాయకుడు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు గా వ్యవహరిస్తూ నిరుపేదల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేసే డాక్టర్ మల్లురవి మరెన్నో పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి



మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి, పెబ్బేరు మండల నాయకులు రంజిత్ కుమార్, యాపర్ల రామిరెడ్డి, పెద్దమందడి మహేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సబ్బండ వర్ణాల అభివృద్ధి కాంగ్రెస్ ధ్యేయం


### టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** సబ్బండ వర్ణాల అభివృద్ధి కాంగ్రెస్ ధ్యేయమని, అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం పని చేస్తుందని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోందని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గచ్చిబౌలి, కొండాపూర్, లింగంపల్లి, హాఫీజ్ పెట్, మియాపూర్, మాదాపూర్ డివిజన్ పరిధిలో తమ దృష్టికి ప్రజలు తీసుకువచ్చిన మౌలికవసతుల అభివృద్ధి పనుల గురించి అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, నవీన్, రాము, శ్రీనివాస్, కిరణ్, ప్రశాంత్ నాయకులు, ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మల్లు రవికి జన్మదిన శుభాకాంక్షలు

## తెలిపిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జులై 14 (నినాదం):** నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి జన్మదిన వేడుకల సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మల్లు రవి నివాసంలో జరిగిన జన్మదిన వేడుకల్లో పాల్గొని శాలువా కప్పి, పుష్పగుచ్ఛమందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ ప్రభాకర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్,మాజీ సర్పంచ్ కావలి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని

## జాతీయ రహదారిపై ధర్నా

### ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు



**చేవెళ్ల జులై 14(నినాదం):** పెండింగ్లో ఉన్న ఫీజు రియింబర్స్మెంట్స్, స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్, బేగరి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. పెండింగ్ లోని రూ.8700 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చేవెళ్ల మునిసిపల్ పట్టణం మీదుగా హైదరాబాద్ బీజాపూర్ వెళ్లే రహదారిపై ర్యాలీ , రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆరేండ్లుగా పెండింగ్ స్కాలర్షిప్స్ ,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందన్నారు. విద్యార్థులకు బకాయిలు విడుదల చేయకపోవడంతో ఉన్నత చదువుల కోసం సర్టిఫికెట్స్ ఇవ్వకుండా కళాశాల యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినా విద్యార్థు లకు ఇవ్వాల్సిన నిధులపై ఎలాంటి ప్రకటన చేయకపో వడం సిగ్గుచేటు అన్నారు. విద్యార్థుల క్లాసులు నష్టపోతు న్నారన్నారు. ఇంత జరుగుతున్నా విద్యా వ్యవస్థ పట్ల రేవంత్రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. విద్యారంగానికి పెద్దపీట వేస్తామన్న రేవంత్రెడ్డి.. ఆచరణలో మాత్రం శూన్యమన్నారు. నేటికి విద్యారంగానికి మంత్రి లేకుండా ప్రభుత్వాన్ని నడుపుతున్న తీరు చూస్తే విద్యా వ్యవస్య పట్ల చిత్త శుద్ధి అర్థం అవుతుందన్నారు. మాటలే తప్ప చేతల్లో చేసిందేమీ లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. లేని పక్షం లో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షులు ఎండి. సమీర్ , యశ్వంత్,ఎస్ఎఫ్ఐ డివిజన్ సహాయ కార్యదర్శి , చరణ్ గౌడ్, మాల చందు,బేగరి తేజ, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు చిరంజీవి, ప్రశాంత్, ఆకాష్, సోఫియాన్, మోసిన్, అజర్, వంశీ, సాయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

